## కాలము దాటని కథ

'ఆంటీ!' అన్నఎదురింటినానిగాడి పిలుపుతో. రాళ్ళలోబియ్యం ఏరుకుంటున్న (సారీ! బియ్యంలో రాళ్ళేరుకుంటున్న) సువర్చల తలెత్తి ఏమిటన్నట్లు చూసింది. "మా అన్నయ్య సాగరసంగమం పాటల క్యాసెట్ ఇమ్మన్నాడు. విని ఇస్తాడట" అడిగాడు నాని. ఇక తప్పదన్నట్లు చేతిలోని చాట పక్కనపెట్టి లేచింది సువర్చల. టేబిల్‌పైనున్న కాసెట్‌ల దొంతర నుంచి సాగర సంగమం కాసెట్ తీసిస్తూ ఇంతకుముందు వేరేవాళ్ళతో కలిగిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ. "మీ అన్నయ్యకు ఇందులోకి వేరే ఏమీ రికార్డు చేయవద్దని చెప్పు" అంది.




కాసెట్‌ను అన్నయ్య మోహన్‌కు అందజేస్తూ అదే చెప్పాడు నాని. దాంతో మోహన్ తనకు ఏదో అవమానం జరిగినట్లు ఉడికిపోసాగాడు. 'తనను ఇంత అవమానం చేస్తుందా. తనను పరాయివాళ్ళ కాసెట్‌లను పాడుచేసేంతటి సంస్కారం లేనివాడిగా భావిస్తుందా?' అనుకుంటూ వెంటనే ఆ కాసెట్ తిప్పి పంపబోయాడు. కాని ఇంతలో బుర్రలో ఒక ఆలోచన ఫ్లాష్‌లా వెలగడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకుని, హుషారుగా ఈలవేసుకుంటూ టేప్ రికార్డర్ కేసి నడిచాడు.

తరువాత నానిగాడు తెచ్చిచ్చిన కాసెట్‌ను అందుకున్న సువర్చల తీరిగ్గా మంచంమీద పడుకుని పాటలు వినసాగింది. పాటలు అయిపోయి మ్యూజిక్ వస్తోంది. ఇంతలో సడెన్‌గా ఏవో మాటలు వినిపించడంతో ఉలిక్కిపడి మంచంమీంచి లేచిన సువర్చల కాసెట్ రివ్యూ చేసి ప్లే నొక్కి వాల్యూమ్ కొద్దిగా పెంచింది. కాసెట్‌లోంచి మోహన్‌గొంతు "మేము పరాయివాళ్ళ క్యాసెట్లను పాడుచేసేంతటి మేనర్సు తెలీనివాళ్ళ మనుకుంటున్నారా?" అంటూ ముఖ్యమంత్రిఐన అన్నగారి కంచుకంఠంతో ఆమెను నిలదీసి అడుగుతోంది!

—శ్రీనివాసు నావెల

"కాయిన్ యీజ్ రైట్. ఐయామ్ రైట్. లెట్ ది ఫేట్ ఆల్సో బి రైట్." అనుకుని ఆ సంబంధం ఖాయపరచమన్నాడు.

అలా జరిగి– పెళ్ళి శుభలేఖలు అచ్చుఅయ్యి యీరోజు ఆ శుభలేఖ రంగారెడ్డి వుత్తరాన్ని వెంటబెట్టుకుని శ్రీపతి దగ్గిరికి చేరింది.

## 131

"జయప్రకాష్ నారాయన్ చచ్చిపోయిండట." అంటూ ఆ రోజు దినపత్రిక తీసుకొచ్చాడు. రాములు.

రాంనగర్ పాకలో పడకకుర్చీలో కూచుని కళ్ళు మూసుకుని వున్న రవి. రెప్పలు విప్పి నిర్లిప్తంగా చూసి పత్రిక అందుకుని చూస్తున్నాడు.

రెండు నెలల్రకితం రవికి మంత్రివర్గం నుంచి వుద్వాసన చెప్పాడు ముఖ్యమంత్రి. ఆస్థానంలోగోవర్ధన్‌రెడ్డి మంత్రిఅయ్యాడు. ఐతే కార్మిక మంత్రిత్వశాఖ మరొకరికి మార్చి ఆ శాఖ గోవర్ధనరెడ్డికి యిచ్చాడు.

యిది జరిగిన రోజునబచ్చుగంగారామూ మిగతా అనుచరులూ సమావేశమై పరిస్థితి చర్చించారు. "యెందుకోసం యిట్ల చేసిందో యెక్స్‌ప్లనేషన్ యిమ్మనాల." అని తీర్మానించారు. అప్పుడు నళిని చెప్పిన దగ్గిరున్నంచి లోకేష్ తన మద్దతు రవికే అందిస్తున్నాడు – అనుచరుడుగా చేరకపోయినా.

చివరికి ఢిల్లీ వెళ్ళి యిందిరాగాంధీకి జరిగిన అన్యాయం గురించి వివరించాలని అందరూ కలిసి తీర్మానించారు. యీ మధ్య కాలంలో రవికి ఆమెతో పరిచయం యేర్పడింది గానీ బాగా దగ్గిరిగా తెలియదు. అందరూ కలిసి వెళ్ళారు. "బలప్రదర్శనకా! వీళ్ళంతా దేనికి? వాళ్ళని పంపేసి విషయం నువ్వేచెప్పు." అంది. వివరించాడు రవి. "మీ ముఖ్యమంత్రితో మాట్లాడతాను. మంత్రి పదవే ముఖ్యం కాదు. కొందరు కొన్నాళ్ళుంటారు. మరికొందరు కొన్నాళ్ళుంటారు. యిప్పుడు నాకు యే పదవి వుంది?" అని అంది.

తిరిగి వొచ్చారు. "యీమె కర్నాటక ఆంధ్రా సపోర్టుతోటి బతుక్తున్నది. అందుకోసం వీన్కి బలం మస్తుగున్నది. యేమి చెప్తె అది చేసెడి లెక్కలేదు. ఆమె కూడ యెట్లంటె అట్ల చెప్పజాలదు. వీనికేమొ పైస తప్ప వేరె దేన్తోటి పనిలేదు. వాడు గోవర్ధన్ మస్తు కమాయించి యిస్తున్నడు. కాంట్రాకర్ల తాన లాఖోం రూపయే చందాలు వసూల్‌జేసి యిస్తున్నడు. మనం గూడ అట్లైనే చేద్దాం." అన్నారు.

రవికి ఆ నేర్పు లేదు. యిప్పుడు యే నేర్పూ లేదు. ఆర్థిక శాస్త్రపఠనం యేనాడో ఆగిపోయింది. మంత్రి పదవి. అధికార హోదాలు సన్మానాలు వంటివి తప్ప అతని మనసును కదల్చగలిగేవి మరింకేవీ లేవు.

యిప్పటికీ తన నియోజకవర్గంలో బాగా పలుకుబడి వుంది. అతనిని మంత్రి పదవి నుంచి తప్పించినందుకు అతని వోటర్లు ముఖ్యమంత్రిని దూషిస్తూవుంటారు. అంత వరకు సంతృప్తేగానీ. యింత స్వల్పమైన బ్రతుకు అసహనంగా అనిపిస్తూ వుంటోంది. ప్రజల పనులు చేయించి పెడుతూనే వున్నాడు. కానీ పూర్వపు వుత్సాహం వుద్వేగం లేవు.

యిక్కడ వుండి పోయినరోజున రాములే వొండిపెడతాడు. రవికి అతను యెలాగూ వొండుకు తింటాడు. రవి వుంటే ప్రత్యేకంగా వంట చేస్తుంటాడు. మొదట్లో, యింటి నుంచి క్యారియరు పంపిస్తే వొద్దని చెప్పాడు. అప్పుడప్పుడు అక్కడా వుంటూంటాడు.

గంగికి కూడా ఆదాయం తగ్గింది-రవి మంత్రిపదవి పోవటంతోనూ. అతని నిర్లిప్తతవల్లా. ఐనా యిప్పటికే వున్న స్థితి వల్లా పరిచయాలూ ఆబ్లిగేషన్లవల్లా తానుగా కొన్ని పనులు చేయించగలదు. లాభం లేకండా యే పనీ చేయించిపెట్టదు యెవరికీ. అపైన కొన్ని సంస్థలలో షేర్స్ వున్నాయి. కొన్ని వ్యాపారాలున్నాయి. బ్యాంకు బ్యాలన్సూ వుంది. పదిశాతం కుర్రాళ్ళమీద ఖర్చుపెడుతుంది. గడిచిపోతోంది. ఐతే రవి మంత్రిగా వున్నప్పటి హోదా దర్జా ఆయిది లేదని గిజగిజలాడిపోతూ వుంటుంది వొక్కోసారి.

రవి. వొక్కోక్షణంలో భరించలేనట్లుగా సిచ్చెక్కినట్లుగా ఐపోతుంటాడు. యేదొక సమస్య గురించి కార్మికుల్ని రెచ్చగొట్టి గొడవచేయిస్తుంటాడు తాను బయటపడకండా. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి గోవర్ధన్‌రెడ్డి వుత్తరాలు రాయించాడు- రవి పార్టీకి. పార్టీ నియమావళికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాడని. ముఖ్యమంత్రి. వకసారి స్వయంగా వార్నింగిచ్చి. అవసరం ఐతే యిందిరాగాంధి మందలింపు కూడా తప్పదని వాయించాడు. రవిని.

"వీడు యెట్లంటె అట్ల నడుస్తున్నదిప్పుడు. మార్నింగ్ ఆఫీసులు పెట్టినా వన్‌వే ట్రాఫిక్‌లు పెట్టినా యేమిచేసినగూడ యెదురులేక నడుస్తున్నది వీని మాట" అని దుగ్ధగా అనుకుంటూవుంటారు గంగారాంవాళ్ళు. అప్పుడప్పుడు.

వొ రోజున రవి పాకలో పడకకుర్చీలో